మైనార్టీ సంక్షేమం

భారత రాజ్యాంగంలో అల్పసంఖ్యాకులు అనే పదానికి కచ్చిత మైన నిర్వచనం లేదు. అల్పసంఖ్యాకులను రెండు విధాలుగా నిర్వచి స్తారు. 1. మతం 2. భాషా. మత ప్రాతిపదికన ముస్లిం, సిక్కు, క్రిస్టి యన్లు, బౌద్ధులు, జొరాస్ట్రియన్సును అల్పసంఖ్యాకులుగా పేర్కొం టారు. భాషా ప్రాతిపదికన రాష్ట్ర రాష్ట్రానికి వేరువేరుగా ఉంటారు. అల్పసంఖ్యాకులు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో వెనుకబడి ఉన్నారు. వీరి సంక్షేమానికై రాజ్యాంగంలో ప్రత్యేక అధికారాలు (ఆర్టి కల్స్) చేర్చారు.

అధికరణం-29 అల్పసంఖ్యాకుల భాషా, లిపి, సంస్కృతి పరిరక్ష ణకు ప్రత్యేక హక్కులు ఉన్నాయి. మత ప్రాతిపదికన విద్యా సంస లలో ప్రవేశం నిరాకరించరాదు.

అధికరణం-30 అల్పసంఖ్యాకులు ప్రత్యేక విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు. వీటి నిర్వహణలో పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. మిగతా విద్యా సంస్థలకు కల్పించే ఆర్థిక సహాయాన్ని వీటికి కూడా కల్పించాలి.

అధికరణం-350 (ఎ) ప్రతి రాష్ట్రం అల్పసంఖ్యాకులకు కనీసం ప్రాథమిక విద్యను మాతృభాషలో అందించాలి.

అధికరం-350 (బి) అల్పసంఖ్యా వర్గాల సమస్యల అధ్యయనా నికై రాష్ట్రపతి ఒక ప్రత్యేక అధికారిని నియమించవచ్చు.

మైనార్టీ కమిషన్

కార్యనిర్వహక ఉత్తర్వతో 1978లో ఏర్పాటు చేశారు. 1985 దీనిని హోంమంత్రిత్వ శాఖ నుంచి సంక్షేమ శాఖకు బదిలీ చేశారు. 1992 National Commission for Minarties Act ఆధారంగా 1993లో జాతీయ మైనార్టీ కమిషన్కు చట్టబద్ధత కల్పించారు. ఇది ప్రస్తుతం Ministry of Minorityలో అంతర్భాగం. దీనిలో chairman + Deputy Chairman, 5 Members ఉంటారు. వీరిని ప్రభుత్వం నియమిస్తుంది. పదవీ కాలం 3 సం।।లు. తొలగించే అధికారం కూడా ప్రభుత్వానికి ఉంది. ప్రస్తుత ఛైర్మన్ మహమ్మద్ షఫీకురేషి.

ప్రధాన విధులు

- మైనార్టీల స్థితిగతులను అధ్యయనం చేసి నివేదికను సమర్పించం డం అని వేదిక పేర్కొన్న సమస్యల పరిష్కారానికి సలహాలు ఇవ్వ డం
- మైనార్టీ ఫిర్యాదులను స్వీకరించి విచారించి అవసరమైన చర్యలకు సిఫారసు చేయడం.
- మైనార్టీలకు రాజ్యాంగం ద్వారా కల్పించబడిన ప్రత్యేక సదుపా యాల పట్ల అవగాహన కల్పించి చైతన్య పరచడం.
- మైనార్టీ సంక్షేమానికి వివిధ ప్రభుత్వ విభాగాలు చేపట్టిన చర్య లను సమీక్షించడం మొదలైనవి.

సచార్ కమిటీ

మైనార్టీ స్థితిగతుల అధ్యయనానికై యు.పి.ఏ ప్రభుత్వం 2004 సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయిన రాజేందర్ సచార్ అధ్యక్షతన ఈ కమిటీని నియమించింది. 2006 నివేదికను సమర్పించింది.

ప్రధాన సూచనలు:

1. సామాజిక, మతపరమైన వర్గాల ప్రాథమిక సమాచారాన్ని సేకరిం చాలి.
2. స్థానిక ప్రభుత్వాలలో నియామకం ద్వారా ప్రాతినిధ్యం కల్పిం చడం.
3. బ్రిటన్లో మాదిరిగా సమాన అవకాశాల కమిషన్ ఏర్పాటు చేయడం.
4. పోలీస్, సైన్యం వంటి రంగాలలో వీరి శాతాన్ని పెంచడం
5. బ్యాంకింగ్, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలకు సంబంధించి ఉచిత శిక్షణ ఇవ్వడం.
6. స్వశక్తి సముదాయాల ద్వారా ముస్లిం స్త్రీలకు పరపతి సౌకర్యాలు కల్పించడం.

రంగాన్తో మిత్ర కమిటి

ఈ కమిటీని యు.పి.ఏ. ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీ నివేదికలో మైనార్టీ విద్య, ఉద్యోగ రంగాలలో బాగా వెనుకబడి ఉన్నారు కాబట్టి విద్య, ఉద్యోగ అవకాశాలలో 15% రిజర్వేషన్ ఇవ్వ మని సిఫారసు చేసింది. ఈ రిజర్వేషన్ ఎస్సీ, ఎస్టీ, కోటా 7% ఓబీసీ కోటాలో 8% కోత విధించి అమలు చేయమని సిఫారసు చేసింది.

మైనార్టీల సంక్షేమానికై మన్మోహన్సింగ్ ప్రభుత్వం 2005లో 15 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టి అమలు పరుస్తుంది.

మహిళా సంక్షేమం

దేశ సామాజిక, ఆర్థికాభివృద్ధిలో మానవ వనరులు ముఖ్య పాత్రను పోషిస్తాయి. మన దేశంలో నెలకొన్న సామాజిక వ్యవస్థ ఫలి తంగా అసమానతలు పెంపొందాయి. వీటిని రూపుమాపేందుకు వివిధ వర్గాలకు ప్రత్యేక ప్రోత్సహకాలు, ప్రత్యేక చర్యలు చేపట్టారు. పురుషులతో పోల్చినప్పుడు స్త్రీలలో అన్ని రంగాల్లో వెనుకబాటుతనం కన్పిస్తుంది. కాబట్టి వీరి సంక్షేమానికై కూడా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

రాజ్యాంగంలో మహిళకు సంబంధించిన అంశాలు

1. **అధికరణం-15(3):** స్త్రీ శిశు సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్ట వచ్చు. మహిళకు ఉపకరించే ఉద్యోగాల్లో వారికే ప్రాముఖ్యత ఇవ్వాలి.
2. **అధికరణం-23:** వెట్టిచాకిరి, పడుపువృత్తి, అక్రమ రవాణా మొద లైనవి నిషేధం.
3. **అధికరణం-39:** సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి.
4. **అధికరణం-42:** స్త్రీలకు ఉచిత ప్రసూతి సౌకర్యాలను కల్పించాలి.
5. **అధికరణం-51(ఎ)(ఇ):** స్త్రీలను గౌరవించాలి.
6. **అధికరణం-243(డి):** పంచాయితీల్లో ప్రత్యేక సీట్ల కేటాయింపు.

7. **అధికరణం-243(టి):** మున్సిపాలిటిలో ప్రత్యేక సీట్ల కేటాయింపు.

ప్రభుత్వ ప్రత్యేక చర్యలు

1953-కేంద్ర సంక్షేమ బోర్డు స్థాపన: దీని ద్వారా మహిళ సంక్షేమానికి తోడ్పడే స్వచ్ఛంద సంస్థలకు సహాయం చేస్తారు.

1955-హిందూ వివాహ చట్టం: దీని ద్వారా వివాహం, విడాకుల విషయంలో స్త్రీ, పురుషులకు సమాన హక్కులు కల్పించారు.

1956-హిందూ వారసత్వ చట్టం: దీని ప్రకారం వివాహిత మహిళకు తల్లి, తండ్రి ఆస్తిలో సమాన హక్కులు కల్పించారు.

1961-వరకట్న నిషేధ చట్టం:

1961-ప్రసూతి ప్రయోజన చట్టం: ఈ చట్టం ప్రకారం ప్రసూతి సమయంలో మహిళ ఉద్యోగులకు 6 మాసాల సెలవు ఇస్తున్నారు.

1971-గర్భస్రావ నిషేధ చట్టం: ఈ చట్టం ప్రకారం గర్భస్రావానికై ఏ స్త్రీని బలవంతపెట్టకూడదు.

1986-స్త్రీ అశ్లీల ప్రదర్శన నిషేధ చట్టం: దీని ప్రకారం స్త్రీని సినిమాల్లో గాని, టీవీ సీరియల్స్‌లో గాని, వ్యాపార ప్రకటనల్లో గాని అశ్లీలంగా ప్రదర్శించకూడదు.

1987-సతీసహగమన నిరోధక చట్టం

2005-గృహహింస నిషేధ చట్టం

మైనార్టీ సంక్షేమం
మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో నివసిస్తున్న ముస్లింల సామాజిక, ఆర్థిక, విద్యారంగ స్థితిగతులపై నివేదికలు తయారు చేయడానికి 2005లో ఒక ఉన్నతస్థాయి సంఘాన్ని నియమించారు. ఆ సంఘం 2006లో నివేదికను సమర్పించినది. దాని అధ్యక్షులు ఎవరు? **(గ్రూప్ - 2, 2008)**
   ఎ) అక్తర్ మజీద్ బి) రాజేంద్రప్రసాద్
   సి) ఎం.ఎ భాసిత్ డి) సయ్యద్ హమిద్

సమాధానం : బి

2. మైనార్టీ సంక్షేమానికై 15 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వం?
   ఎ) ఇందిరాగాంధి బి) జవహర్‌లాల్ నెహ్రూ
   సి) వి.పి.సింగ్ డి) మన్‌మోహన్‌సింగ్

సమాధానం : డి

3. మైనార్టీలకు కనీసం ప్రాథమిక విద్యను మాతృభాషలో అందించాలి అని తెలియచేసే అధికరణం ఏది?
   ఎ) 29 (1) బి) 16 (1)
   సి) 350 (ఎ) డి) 350 (బి)

సమాధానం : సి

4. మైనార్టీలకు ప్రభుత్వ విద్య, ఉద్యోగ అవకాశాలలో 15% రిజర్వేషన్‌ను కల్పించాలని సిఫారసు చేసిన కమిటీ?
   ఎ) రెండవ (పరిపాలన సంస్కరణల సంఘం)
   బి) రంగనాథ్ మిశ్ర
   సి) రాజేంద్రసచార్ డి) ఏదీ కాదు

సమాధానం : బి

5. ప్రస్తుత మన రాష్ట్ర మైనార్టీ కమిషన్ ఛైర్మన్ ఎవరు?
   ఎ) మహమ్మద్ షపి కురెషి బి) యూసుఫ్ కురెషి
   సి) శబ్బీర్ అలీ డి) లాల్‌జాన్ పాష

సమాధానం : బి

6. మైనార్టీ కమిషన్‌కు రాజ్యాంగపరమైన గుర్తింపును కల్పించేందుకు ప్రతిపాదించిన రాజ్యాంగ సవరణ బిల్లు?
   ఎ) 100 బి) 101
   సి) 102 డి) 103

సమాధానం : డి

7. మైనార్టీ కమిషన్ తన నివేదికను ఎవరికి సమర్పిస్తుంది?
   ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
   సి) ప్రభుత్వం డి) ఏదీ కాదు

సమాధానం : సి

8. మైనార్టీ కమిషన్ 1978లో ఎలా ఏర్పాటు చేశారు?
   ఎ) కార్యనిర్వాహక శాఖ ఉత్తర్వు ద్వారా
   బి) మంత్రి మండలి తీర్మానం ద్వారా
   సి) పార్లమెంట్ చట్టం ద్వారా
   డి) రాజ్యాంగం ద్వారా

సమాధానం : ఎ

9. మైనార్టీల బాషా, లిపి, సంస్కృతిని అభివృద్ధి పరుచుకునే హక్కును కల్పిస్తున్న అధికరణం ఏది?
   ఎ) 29 బి) 30
   సి) 350 డి) 343

సమాధానం : ఎ

10. జాతీయ మైనార్టీ కమిషన్‌లో ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్, సభ్యులు ఎంత మంది ఉంటారు?
    ఎ) 3 బి) 4
    సి) 5 డి) పరిమితి లేదు.

సమాధానం : సి